క్లుప్తంగా

మునగోడు కొలుపుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శంకరరావు



అమరావతి: మండల పరిధిలోని మునగోడులో కొలువైఉన్న అంకమ్మ, సతెమ్మతల్లి వీర్లకొలుపుల్లో ఆదివారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ గ్రామ దేవతల చల్లని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలకు కలిగి వారు పాడిపంటలతో, సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవార్లను వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

అచ్చంపేట: మండలంలోని రుద్రవరం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త కోడె ఆదిలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా ఆమె భర్త వెలుగొండయ్యకు శనివారం రాత్రి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పంపిన ఆర్థిక సహాయాన్ని గ్రామాపార్టీ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మేకా మల్లేశ్వరి, వైఎస్సార్ సీపీ నాయకులు తలతల శివారెడ్డి, అనుముల సాంబిరెడ్డి, ఈమని బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో 452 ర్యాంకర్ శ్రీనివాస్‌కు అభినందన



అమరావతి: మండల పరిధిలోని లింగాపురం గ్రామానికి చెందిన బిల్లూరి శ్రీనివాస్ జెఈఈ మెయిన్స్ పరీక్షలో 452 ర్యాంక్ సాధించాడు. అలాగే ఈడబ్ల్యూఎస్ కోటాలో 33వ ర్యాంక్ సాధించడం జరిగింది. ఈక్రమంలో ఆదివారం మల్లాదిలో క్రోసూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెంపా జ్వాలాలక్ష్మీనరసింహారావు శ్రీనివాస్‌ను సత్కరించారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వెంపా వాసు పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో భారీ వర్షం



అచ్చంపేట: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం భారీ వర్షం పడింది. సడన్‌గా వచ్చిన అకాల వర్షానికి పంట పొలాల్లో ఆరబెట్టిన మిర్చి, మొక్కజొన్న పంటలు నీటమునిగాయి. అసలే సరైన దిగుబడులు లేక అల్లాడుతున్న తమ పాలిట అకాల వర్షం శనిలా దాపురించిందని రైతులు అంటున్నారు. భారీ వర్షానికి అచ్చంపేతోని పలు ప్రాంతాలు జలమయమైనాయి.

ఎర్రబాలెంలో చలివేంద్రం ఏర్పాటు



ఎర్రబాలెం(క్రోసూరు): మండలంలోని ఎర్రబాలెంలో ఆదివారం ఎర్రబాలెం ఫ్రెండ్స్‌సర్కిల్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండలు తీవ్రంగా ఉండడంలో పొలాలకు పోయో కూలీలు, బాటసారుల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఒక్కరు చలివేంద్రాన్ని సద్వినియోపరుచుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో వేపూరి గోవిందరావు, వేపూరి శంకరరావు, బత్తుల మురళి పాల్గొన్నారు.

నేడు కార్మికులకు, కర్షకులకు వైద్య శిబిరం

సత్తెనపల్లి: కార్మికుల దినోత్సవం పురస్కరించుకుని మే 1న (సోమవారం) పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో గల గీతా మల్టీ స్పెషాలిటీ వారి (డాక్టర్ మహేశ్వర్ రెడ్డి హాస్పిటల్) డాక్టర్ గీతా హాసంతి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్మికులకు, కర్షకులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేయబడు తుందన్నారు. శిబిరంలో జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, ఎముకలు, కీళ్ల వైద్య నిపుణుడు డాక్టర్ ఎస్. రాజమోహన్‌రెడ్డి, స్త్రీల వ్యాధులు, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ ఏ.అనీల రెడ్డి, వైద్య బృందం వైద్య సేవలు అందిస్తారన్నారు. శిబిరంలో బీపీ, షుగర్, కంప్లీటు రక్త పరీక్షలు(సీసీబీపీ), ఈసీజీ గుండె పరీక్ష, స్త్రీలకు పాప్ స్మియర్, స్త్రీలకు స్కానింగ్ పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సత్తెనపల్లి పురపాలక సంఘం లో పని చేస్తున్న కార్మికులు, అన్ని రంగాల కార్మికులు, కర్షకులు ఉపయోగించు కోవా లని కోరారు.

గడప గడపకు సంక్షేమ ఫలాలు

మంత్రి అంబటి రాంబాబు



లబ్ధిదారులకు కరపత్రాలను అందజేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

రాజుపాలెం: గడప గడపలో సంక్షేమం, సంస్కరణల సాహసోపేతం నిర్ణయం గ్రామ సచివాలయం. ఇంటి వద్దకే పాలనలాంటి విప్లవాత్మకమైన చర్యలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుస్థిర పాలనను అందిస్తున్నారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం పెదనెమలిపురి పరిధిలోని శ్రీనివాసనగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అంబటి ముఖ్య అతిథిగా పాల్గొని 206 నివాసాలను సందర్శించి ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను అందించి ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు. ప్రభుత్వ సేవలపై ఆరా తీశారు. అమ్మా పింఛన్ అందిందా..., సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయి.. వలంటీర్ల పనితీరు ఎలా ఉంది. అంటూ వారిని వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. గృహాల్లో ఉన్న వృద్ధులను వికలాంగులను పరామర్శించి వారికి అండగా ఉంటామని పేర్కొన్నారు. పారదర్శకంగా అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రభుత్వ సంస్కరణలతో కూడిన పాలనను ప్రజలు గుర్తుకు తెచ్చుకుని గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి వ్యత్యాసాన్ని గమనించాలని మంత్రి కోరుతున్నారు. మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు సంయుక్తంగా గ్రామాలో సందర్శించి సమస్యలకు అక్కడికక్కడే పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు. ప్రతీ గ్రామానికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరు చేసిన రూ. 20లక్షలతో శాశ్వత వనరుల సమకల్పన, సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులకు వినియోగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాసు లింగారెడ్డి, మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీతాశ్రీనివాసరెడ్డి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ పులిబండ్ల అశోక్, సర్పంచ్ కొర్రకూటి వెంకాయమ్మ ,ఎంపీటీసీ కందులూరి నాగేశ్వరరావు , పల్నాడు జిల్లా వాణిజ్య విభాగ కన్వీనర్ అచ్యుత శివప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు మస్తాన్, నల్లగొర్ల సీతారామయ్య, తాటికొండ అంకమ్మరాజు, వేదాద్రి. గుత్తా జిన్నియ్య, బంకా పాపారావు, కొర్రకూటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు, తహసీల్దారు నళిని, ఎంఈవో మల్లిఖార్జునశర్మ పాల్గొన్నారు.

అమరేశ్వరాలయాన్ని పరిశుభ్రం చేసిన ప్రణవపీఠం సభ్యులు



ఆలయాన్ని పరిశుభ్రం చేస్తున్న ప్రణవపీఠం సభ్యులు

అమరావతి: పంచారామక్షేత్రాల్లో ప్రథమారామక్షేత్రమైన అమరావతి అమరేశ్వరాల యాన్ని ఆదివారం ఏలూరుకు చెందిన ప్రణవపీఠం సభ్యులు అలయాన్ని పరిశుభ్రం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు అరవైమంది అలయ ప్రాంగణమంతా ఊడ్చి, కాలువలు శుభ్రం చేసి. అలయ అవరణలోని పిచ్చిమొక్కలు పీకివేశారు. అలాగే కూలైన్‌లకు అమర్చిన పైపులను కూడా బ్లీచింగ్‌తో రుద్దికడిగి చివరకు దేవాలయాన్ని కడిగి శుభ్రంచేశారు. ఈసందర్భంగా ప్రణవపీఠం సభ్యులు ప్రసాద్, వంశీ మాట్లాడుతూ తాము మన గుడి-బడి కార్యక్రమం ద్వారా ప్రతి అధివారం రాష్ట్రంలోని ఎదో ఒక అలయాన్ని ఎంచుకుని అలయాన్ని శుభ్రపరిచే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరిలో అధ్యాత్మిక భావాన్ని పెంపొందించి ఎంతో కొంతసేవను దేవాలయాలకు, పాఠశాలలకుఅందించాలనే సదుద్దేశంతో మన గుడి- బడి నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రణవ పీఠం సభ్యులు భాగ్యశ్రీ, పద్మజ ,శ్రీనివాస్, ఓంకార్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

గుండ్లపల్లిలో ముస్లిం షాదీఖానాకు శంకుస్థాపన



గుండ్లపల్లిలో ముస్లిం షాదీఖానా నిర్మాణానికి అభివృద్ధి చేసిన స్థలం

నకరికల్లు: మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో ముస్లిం షాదీఖానా నిర్మాణంతో ఏళ్లనాటి ముస్లిం సోదరుల కల సాకారం కానుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి అన్నారు. మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో సోమవారం శంకుస్థాపన చేయనున్న షాదీఖానా స్థలాన్ని, గుండ్లపల్లి, నర్సింగపాడు గ్రామాల్లో ప్రారంభించనున్న సచివాలయాలను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రతిగ్రామంలోను అభివృద్ధి పనులు భారీగా చేపట్టారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం గతంలో మరేప్రభుత్వం చేపట్టనంతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేపడుతున్నారని అన్నారు. ఎన్నోఏళ్లుగా ముస్లింలు ఎదురుచూస్తున్న షాదీఖానా నిర్మాణానికి రూ. 50 లక్షల ఎంపీ నిధుల నుంచి సోమవారం రాష్ట జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చేతులమీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఏడాదిలోగా నిర్మాణం కూడా పూర్తవుతుందన్నారు. రూ.40 లక్షలతో గుండ్లపల్లి లో నిర్మించిన సచివాలయం, రూ.17.5లక్షలతో ని ర్మించిన విలేజ్‌క్లీనిక్, మరో రూ.40 లక్షలతో నర్సింగపాడులో నిర్మించిన సచివాలయం ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న అచ్యుత శివప్రసాద్, వైద్యులు

సత్తెనపల్లి: ఉచితంగా అందించే వైద్య సేవలను రుగ్మతలతో బాధపడే వారందరూ ఉపయోగించుకోవాలని వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడు, 24వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివ ప్రసాద్ అన్నారు. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సౌజన్యంతో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వెనుకవైపు గల పాతసాలిపేటలోని 9వ సచివాలయంలో ఆదివారం నిర్వహించిన ఉచిత రక్త నాళాల వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అచ్యుత మాట్లాడుతూ కాళ్లలో రక్త ప్రసరణ సక్రమంగా లేకపోతే ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉంటుందని హెచ్చరించారు. హైదరాబాద్ ఏషియన్ వాస్క్యులర్ వైద్యశాల వైద్య సిబ్బంది క్షేత్రస్థాయికి వచ్చి ఉచితంగా సేవలందిస్తున్నారని, ఈ వైద్య పరీక్షల కోసం రాలేకపోయిన వారు ఎవరైనా ఉంటే మరోసారి వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. హైదరాబాద్ ఏషియన్ వాస్క్యులర్ వైద్యశాల వైద్యులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కాళ్లల్లో రక్తప్రసరణ ఎలా ఉందో కలర్ డాప్లర్ స్కానింగ్ పరీక్షలు నిర్వహించి తెలుసుకుంటామన్నారు. కాళ్ళల్లో రక్తప్రసరణ సరిగా లేనప్పుడు కాళ్లు నల్లగా మారడం, పుండ్లు పడటం, నడవ లేకపోవడం, కాళ్లు పట్టుకొని పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. అనంతరం శిబిరంలో మొత్తం 250 మందికి వైద్య పరీక్షలు వైద్యులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ సోమాచారి, అమలేశ్వరరావు, అలీం, టెక్నీషియన్ ప్రకాస్‌లు నిర్వహించారు. వీరిలో 40 మందికి కాళ్లల్లో రక్తప్రసరణ సరిగ్గా లేదని, వారందరికీ వారికోస్ లేజర్ చికిత్సను హైదరాబాద్ ఏషియన్ వాస్క్యులర్ వైద్యశాలలో నిర్వహిస్తామన్నారు. ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ స్కీం ద్వారా 40 మందికి నిర్వహించనున్నామని, అన్ని పరీక్షలు పూర్తిగా ఉచితమన్నారు. ఇందుకోసం ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు మార్కెటింగ్ మేనేజర్ నవీన్ తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ ఇన్‌చార్జ్ అడ్మిన్ ఆనంద భరత్, శానిటేషన్ సెక్రటరీ వంశీ సాయి, సిరిగిరి వెంకట్రావు, సిబ్బంది, పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీ: ఇరువురికి గాయాలు



చికిత్స పొందుతున్న మౌనిక



చికిత్స పొందుతున్న మరియమ్మ

సత్తెనపల్లి: ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో ఇరువురికి గాయాలైన ఘటన పట్టణంలోని తాలూకా సెంటర్ లో ఆదివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఫిరంగిపురం మండలం పొనుగుపాడు గ్రామానికి చెందిన మౌనిక, మరియమ్మలు పట్టణంలోని తా లూకా సెంటర్‌లో రోడ్డు దాటే క్రమంలో ఆర్టీసీ బస్సు డివైడర్ను తప్పించే క్రమంలో ఢీ కొట్టింది. దీంతో వారి ఇరువురికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.

పిల్లల్లో సృజనాత్మకతను ప్రోత్సహించాలి

శావల్యాపురం: పిల్లల్లో నైపుణ్యాలను, సృజనను గుర్తించి ప్రోత్సహించాలని వైఎస్సార్ సీపీ మండల నాయకులు కొణతం ఏరుకలరెడ్డి సూచించారు. ఆదివారం శావల్యాపురంలో శ్రీరామా పబ్లిక్ స్కూలు 23వ వార్షికోత్సవం జరిగింది. ఏరుకలరెడ్డి మాట్లాడుతూ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. అనంతరం భారతదేశ ఔనత్యాన్ని, రాష్ట్రాల ప్రాధాన్యాన్ని వివరిస్తూ ఆయా సంస్కృతులకు గుర్తుగా విద్యార్థులు చేసిన వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సంఘ సంస్కరణకర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చరిత్రను వివరిస్తూ ప్రదర్శించిన నృత్యరూపకం ఆద్యంతం ఆకట్టుకుంది.

ఘనంగా పోలేరమ్మతల్లి వార్షికోత్సవ తిరునాళ్ల

నార్నెపాడు(ముప్పాళ్ళ): మండలంలోని నార్నెపాడు గ్రామంలో పోలేరమ్మతల్లి వార్షిక తిరునాళ్ల ఆదివారం ఘనంగా నిర్వహించారు. తిరునాళ్లలో భాగంగా గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తిరునాళ్లలో భాగంగా గ్రామస్తులు మూడు పాటకచేరిలు ఏర్పాటు చేశారు.

మహిళ మెడలో గొలుసు అపహరించిన యువకుడు

సత్తెనపల్లి: మహిళ మెడలో బంగారు గొలుసు యువకుడు అపహరించిన ఘటన పట్టణంలోని వావిలాల స్మృతి వనంలో ఆదివారం జరిగింది. పట్టణానికి చెందిన చేకూరి పద్మావతి అనే మహిళ వాకింగ్ చేసేందుకు వావిలాల స్మృతి వనానికి వెళ్ళింది. ఆమె వాకింగ్ చేస్తుండగా వెనుక వైపు వాకింగ్ చేస్తున్నట్లు ప్రయత్నించిన గుర్తు తెలియని యువకుడు ఒక్కసారిగా ఆమె మెడలోని 12 గ్రాముల నల్లపూసల బంగారు గొలుసు లాక్కొని సాయి కృష్ణ సినిమా థియేటర్ వైపు పరుగులు పెట్టాడు. దీంతో పద్మావతి కేకలు వేయడంతో స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరారైన యువకుడిని పట్టుకునేందుకు సీసీపూటేజీల ద్వారా ఆరా తీస్తున్నారు.

చెట్టుమీద నుంచి జారిపడి వ్యక్తి మృతి

గోళ్ళపాడు(ముప్పాళ్ళ): ప్రమాదవశాత్తూ చెట్టుమీద నుంచి జారిపడి వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని గోళ్ళపాడు గ్రామంలో ఆదివారం జరిగింది. ఘటనకు సంబందించి స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గురజాలవెంకటేశ్వర్లు(65) బ్రహ్మంగారి అలయం వద్ద అరాధన మహోత్సవంలో భాగంగా చెట్టుకు జెండా కట్టేందుకు ఎక్కాడు. ఈ క్రమంలో కాలుజారి కిందపడడంతో చికిత్స నిమిత్తం నరసరావుపేట తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. మృతునికి ముగ్గురు కుమారులు ఉన్నారు.

కట్నం కోసం వేధింపులపై కేసు నమోదు

ముప్పాళ్ళ: పెళ్లి అయిన ఆరు నెలల నుంచి అదనపు కట్నం కావాలంటూ భర్త, అత్తమామలు, ఆడపడుచు వేధింపులకు గురి చేస్తున్నారంటూ వివాహిత ఇచ్చిన ఫిర్యాదు మేర కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎమ్.పట్టాభిరామయ్య ఆదివారం తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు పలుదేవర్లపాడు గ్రామానికి చెందిన అలువాక అంజనీదేవి ని అనకాపల్లి మండలం సిరిసిల్లకు చెందిన అలువాకశ్రావణ్‌కు ఇచ్చి 2020లో వివాహం చేశారు. కట్నంగా రూ.ఐదులక్షల నగదు, బంగారం, ఇంటిసామాగ్రి ఇచ్చినట్లుగా బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. పెళ్ళైన ఆరు నెలల నుంచే భర్త, అత్త మామలు తో పాటుగా ఆడపడుచులు అదనపు కట్నం తేవాలంటూ వేధింపులకు గురి చేస్తుండడంతో పుట్టింటికి వచ్చింది. అప్పటి నుంచి ఇక్కడే ఉన్నా పట్టించుకోకపోవడంతో న్యాయం కోరుతూ ముప్పాళ్ళ పోలీసులను ఆశ్రయించింది. అంజనీదేవి ఫిర్యా దు మేర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎమ్.పట్టాభిరామయ్య తెలిపారు.

అవయవ దానం

శావల్యాపురం: అవయవ దానం గొప్పదని అమ్మ నేత్ర అవయవ దాన ప్రోత్సాహకుల సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా కో-ఆర్డినేటర్ సంగ్రపాటి చలపతి రావు చెప్పారు. ఆదివారం మండలంలోని వేల్పూరులో అవయవ దాతలు అంగీకార పత్రాల ఇచ్చే కార్యక్రమం నిర్వహించారు. కోఆర్డినేటరు చలపతిరావు మాట్లాడుతూ అవయవ దానం వల్ల మరణించిన తర్వాత కూడా జీవించవచ్చని వివరించారు. దాతలు సెల్‌నంబరు 94920 81140ను సంప్రదించాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని సీపీఎం సీనియర్ నాయకులు బోయపాటి వెంకట్రాయుడు, ఎస్.సుశీల నేత్ర దానం చేయనున్నట్లు అంగీకార పత్రాలను అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ బోధన

ఎంఈఓ ఏసురత్నం



పాఠశాలలో మాట్లాడుతున్న ఎంఈఓ ఏసురత్నం

బాలెమర్రు(క్రోసూరు): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించుకుని మంచి చదువులు చదివించుకోవాలని ఎంఈఓ జి.ఏసురత్నం అన్నారు. పాఠశాలలు ముగింపు రోజు సందర్భంగా ఆదివారం మండలంలోని బాలమర్రు గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాల్గొన్న ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారం, మధ్యాన్నభోజనం, అమ్మవడి ,షూస్ అన్నీ అందించడం జరుగుతుందన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి బాలెమర్రు ఎంపీపీఎస్‌పాఠశాలకు ఒక ఉపాధ్యా పోస్టును కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులు, గ్రామపెద్దలు గ్రామంలోని ప్రభుత్వపాఠశాలలో విద్యార్థులను చేర్పించి బలోపేతం చేయాలని కోరారు. పాఠశాల హెచ్ఎం టి. శరత్‌కుమార్, గ్రామసర్పంచ్ పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకే ప్రజామద్దతు

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట: ప్రజారంజకమైన పథకాలతో సంక్షేమాభివృద్ధిని అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ప్రజలు మద్దతిస్తున్నారని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కస్తలలో ఆదివారం రాత్రి ఎమ్మెల్యే పర్యటించారు. ఇంటింటికి తిరిగి ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయోలేదో తెలుసుకున్నారు. ప్రజా సంక్షేమ కరపత్రాలను అందజేశారు. గత నాలుగేళ్లలో అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఏఇంటికి ఎంత లబ్ధిచేకూరిందో తెలియచేశారు. ప్రజల సమస్యలు తెలుసుకుని అధికారులతో చర్చించి అక్కడికక్కడే పరిష్కరించారు. ఎన్నికలముందు గ్రామంలో ఇచ్చిన హామీలన్నింటి పరిష్కరించానన్నారు. నూరుశాతం పరిష్కరించాము కాబట్టే మళ్లీ ఆశీర్వదించాలని కోరుతున్నామన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీయంగా కొనసాగితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని, ఇప్పుడున్న సంక్షేమ పథకాలన్నీ నిర్విఘ్నంగా కొనసాగుతాయన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో మేలు జరిగిందా, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మేలు జరిగిందో ప్రతిఒక్కరూ బేరుజువేసుకోవాలన్నారు. మంచి జరిగిందనుకుంటేనే మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ఏ ఒక్కరు పనులు మానుకుని మండలాల చుట్టూ తిరిగే పనిలేకుండా ప్రతి గ్రామంలో సచివాలయాలు ఏర్పాటుచేసి అన్ని వర్గాలవారికి కావలసిన పనులు చకచకా చేస్తున్నామని చెప్పారు. గతంలో మండలాలచుట్టూ, అధికారులుచుట్టూ, పాలకులు చుట్టూ తిరిగినా కాని పనులు ఇప్పుడు మీరు అడకకుండానే వలంటీర్లు వచ్చి అడిగి మరీ చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి ప్రభుత్వానికి మీరంతా సంపూర్ణ మద్దతు ప్రకటించి అండగా ఉండాలని కోరారు. గత నాలుగేళ్లలో గ్రామంలో రూ.9కోట్ల మేర సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. సచివాలయాలు, హెల్త్‌క్లినిక్ భవనాలు నిర్మించామని, పాఠశాలలను ఆధునీకరించామని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, ఎంపీపీ భూక్యా రజనీకృష్ణా నాయక్, కస్తల గ్రామ సర్పంచ్ షేక్ మాబూసుభాని, ఎంపీటీసీ గుడేటి మరియరాణి, గ్రామ పార్టీ కన్వీనర్ చెన్నమల్లు రవి, వెంకటరెడ్డి, పార్టీ నాయకులు షేక్ జాన్‌పీరా, యోహాను, నవాహు, ఎస్.శ్రీనివాసరెడ్డి,, సలోమాన్, సొసైటి చైర్మన్ రామిశెట్టి రంగయ్య, అచ్చంపేట సర్పంచ్ వీరబాబు, ఉప సర్పంచ్ జాని, వ్యవసాయ యూనివర్శిటి మాజీ డైరెక్టర్ నెల్లూరి చంద్రబాబు, ఎఎంసీ మాజీ డైరెక్టర్ అంబటి నారాయణ, వైస్ ఎంపీపీ గంగసాని బాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కన్యకాపరమేశ్వరి జన్మదినోత్సవం



ప్రత్యేక అలంకరణలో శ్రీవాసవి కన్యకపరమేశ్వరి అమ్మవారు



సత్తెనపల్లిలో అమ్మవారికి సామూహిక పూజలు చేస్తున్న మహిళలు

సత్తెనపల్లి: శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినోత్సవం సందర్భంగా పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో అమ్మవారికి ఆదివారం భక్తి శ్రద్ధలతో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు సామూహిక పూజలు వైభవంగా నిర్వహించారు. లోకకళ్యాణార్థం పంటలు బాగా పండాలని అమ్మ వారికి ధాన్యముతో అభిషేకము, రకరకాల పూలు, మామిడి పండ్లతో అమ్మవారిని పూజించారు. అనంతరం 1500మంది పైగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం పట్టణంలో అమ్మవారి ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఆర్యవైశ్య చలి వేంద్ర సంఘం అధ్యక్షుడు సింగరి మధుసూదన రావు, ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు ఆత్మకూరి హరేరామ చెంచయ్య, కనుమర్లపూడి సుబ్బారావు, తొమ్మోంద్రు సత్యనారాయణ, కొత్తూరు విశ్వేశ్వరరావు, వనమా నాగేశ్వరరావు, దేవరశెట్టి రవి కుమార్, దేవరపల్లి మల్లికార్జునరావు చిలకల వాసు తదితర దేవస్థానం సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఘనంగా వాసవిమాత జయంతి

కుందురువారిపాలెం(ముప్పాళ్ళ): మండలంలోని కుందురువారిపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీవాసవికన్యకాపరమేశ్వరి ఆలయంలో కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమపూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా వాసవీ అమ్మవారి జయంతి

క్రోసూరు: క్రోసూరులోని వాసవీ అమ్మవారి జయంతి పురస్కరించుకుని ఆర్యవైశ్యులు అమ్మవారికి ఆదివారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాశీ నుండి తీసుకొచ్చిన పవిత్రజలంతో అమ్మవారికి అభిషేకాలు చేపట్టారు.శాంతి హోమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు గ్రామపెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ముత్తు మారియమ్మన్ తిరునాళ్ల



మంత్రి అంబటి రాంబాబుకు జ్ఞాపికను అందజేస్తున్న ఎంపీటీసీ నిత్య, నాయకులు



అన్న ప్రసాద వితరణలో భక్తులు

సత్తెనపల్లి: మండల పరిధిలోని వెన్నాదేవి, వావిలాలనగర్‌లో ముత్తు మారియమ్మన్ తిరునాళ్ల వేడుకలు ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు హాజరు కావడంతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి ఆశీర్వాదంతో కాలనీవాసులు, గ్రామస్తులు, సుభిక్షంగా ఉండాలని ఆయన అమ్మవారిని వేడుకొన్నారు. బక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. తిరునాళ్ల వేడుకలకు హాజరైన మంత్రి అంబటి రాంబాబుకు ఎంపీటీసీ నిత్య జ్ఞాపికను అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, వాణిజ్య విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, స్థానిక నాయకులు గొడుగుల సుబ్బారావు, రవి చంద్రన్, తదితరులు ఉన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంకరరావు

అచ్చంపేట: స్థానిక శ్రీసీతారామస్వామి కల్యాణ మండపం వద్ద వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రంలో మినరల్ వాటర్, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పొరుగు గ్రామాల నుంచి వివిధ పనులపై ప్రజలు వస్తూ ఉంటారని, వారికి మంచినీళ్ల సమస్య తలెత్తకుండా ఉండేందుకు ఆరోగ్యకరమైన మంచినీళ్లు, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మా విజయ ప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, సర్పంచ్ వీరబాబు, సొసైటి చైర్మన్ రామిశెట్టి రంగయ్య, జిల్లా బీసీ సెల్ కన్వినర్ సాతర్ల శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘ నాయకులు అన్నవరపు శ్రీనివాసరావు, సూరే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కస్తలలో చర్చి నిర్మాణానికి శంకుస్థాపన

మండలంలోని కస్తల ఎస్సీ కాలనీలో చర్చి నిర్మాణానికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చర్చి పెద్దలు ప్రత్యేక ప్రార్థలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ మహబూబ్‌సుభాని, ఎంపీటీసీ గుడేటి మరియరాణి, గ్రామ పార్టీ కన్వినర్ చెన్నమల్లు రవి, వెంకటరెడ్డి, జాన్‌పీరా, తదితరులు పాల్గొన్నారు.